# మీరు అభివృద్ధి వైపా..? అరాచకం వైపా..?

## ప్రజలారా ఆలోచించండి.. నాకు మరోసారి అవకాశం ఇవ్వండి

- కాంగ్రెస్‌ను నమ్మి ఆగంకావద్దు
- వాళ్లొస్తే సంక్షేమ పథకాలను ఎత్తేస్తరు
- బీఆర్ఎస్‌ను ఆదరిస్తేనే మరింత ప్రగతి
- పెద్దపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- ఎలిగేడు మండలం ధూళికట్టలో ప్రచారం



ఎలిగేడు మండలం ధూళికట్టలో దాసరి మనోహర్‌రెడ్డికి తిలకం దిద్దుతున్న మహిళ

పెద్దపల్లి, నవంబర్2: 'అరవైఏండ్లు అధికారం వెలగబెట్టిన కాంగ్రెస్ చేసిందేమీలేదు.. తాగు, సాగునీరివ్వకుండా గోసపెట్టింది..అవినీతి, అరచకాలు సృష్టించి పబ్బంగడుపుకున్నది..కానీ, తొమ్మిదేండ్ల కేసీఆర్ పాలనలో అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల్లా సాగుతున్నది. వ్యవసాయం పండుగైంది. అర్హులందరికీ స్కీంలు అందడంతో ఇంటింటా సంతోషం వెల్లివిరుస్తుది..' ప్రజలారా ఆలోచించండి..మీరు అరాచక పాలన చేసిన కాంగ్రెస్ వైపు ఉంటారా? సంక్షేమ పాలనందించిన బీఆర్ఎస్ వైపు ఉంటారా? తేల్చుకోండి' అంటూ పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఎలిగేడు మండలం ధూళికట్టలో ఇంటింటా ప్రచారం ప్రచారం చేశారు. మ్యానిఫెస్టోనూ చూపుతూ ఓట్లు అభ్యర్థించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజా సంక్షేమం. అభివృద్ధిని కాంక్షించే కారుగుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే మన కంట్లో మనమే వేలు పెట్టుకున్న వాళ్లమవుతామని హెచ్చరించారు. ధూళికట్ట శివాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. తాను ఎమ్మెల్యే గా, కేసీఆర్ హ్యాట్రిక్ సీఎంగా గెలువాలని సాధించాలని శివుడిని వేడుకున్నట్లు చెప్పారు. హస్తం పార్టీ అధికారమిస్తే 3 గంటల కరెంటే దిక్కవుతుందన్నారు. వారెంటీ లేని కాంగ్రెస్ 6 గ్యారెంటీలను నమ్మవద్దని సూచించారు. ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామని చెబుతున్న ఆ పార్టీ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సీఎం కేసీఆర్ సబ్బండ వర్గాల అభ్యున్నతి కోసం మ్యానిఫెస్టో రూపొందించారని తెలిపారు. సీఎం కేసీఆర్ పెద్దపల్లిని జిల్లా కేంద్రంగా ప్రకటించడంతో అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకెళ్తున్నదని చెప్పారు. మళ్లీ అధికారం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. కాళేశ్వరం నిర్మించి పుష్కలంగా సాగునీరందిస్తుండడంతో రెండు పంటలు సమృద్ధిగా పండడంతో రైతుల ఆర్థిక స్థితిగతులు మెరగుపడ్డాయని వివరించారు. ఎవరెన్నీ మాయమాటలు చెప్పిన నమ్మకుండా కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.



మున్నూరుకాపు ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

# కారు గుర్తుకు ఓటేసి దీవించండి

- మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తా
- చరిత్రలో నిలిచిపోయేలా మెడికల్ కాలేజీ
- కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలే
- రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్
- ఎన్టీపీసీలో మున్నూరు కాపు ఆత్మీయ మహాసభ

జ్యోతినగర్, నవంబర్ 2: 'మున్నూరుకాపు బిడ్డగా మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంట.. కారు గుర్తుకు ఓటేసీ దీవించి అసెంబ్లీకి పంపించండి..' అంటూ రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ అర్థించారు. రూ. 500 కోట్లతో రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి మెడికల్ కాలేజీ తెచ్చానని చెప్పారు. గురువారం ఎన్టీపీసీలోని ఓ ఫంక్షన్ హాల్ లో జరిగిన మున్నూరుకాపు ఆత్మీయ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హజరై మాట్లాడారు. మున్నూరు కాపు సొసైటీ నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలో మున్నూరుకాపు భవనానికి రూ. 20 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే కమ్యూనిటీ హల్ కోసం మరో రూ. 2కోట్లను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేగా రూ. 30 కోట్లతో ఐటీ పార్కు పౌండేషన్ చేయించామని, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నిర్మాణం, కుర్సికం భూములకు పట్టాలు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు, అంతర్గాంలో ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయించానని చెప్పారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు అర్ధరహిత ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతల కల్లబొల్లి మాటలు నమ్మవద్దని కోరారు. కారుగుర్తుకు ఓటేసి మీ బిడ్డగా మళ్లి ఎమ్మెల్యేగా దివించాలన్నారు. అనంతరం మున్నూరు కాపు మహాసభ కేసీఆర్ రుణం తీర్చుకుంటామని ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి రెండోసారి ఎమ్మెల్యేగా కోరుకంటి చందర్‌ను గెలిపించుకుంటామని తీర్మానం చేశారు. ఇక్కడ నాయకులు కౌశికహరి, కార్పొరేటర్లు బొడ్డు రజిత రవీందర్, దాతు శ్రీనివాస్, కొమ్ము వేణుగోపాల్, కౌశికలత, రాకంలత దామోదర్, ధరణి స్వరూప, మున్నూరు కాపు సంఘం నేతలు ముచ్చకుర్తి చంద్రమౌళి, తోటవేణు, ఇనుముల సత్యం, నాయిని శంకర్, మల్క రామస్వామి, తోట అనసూర్య, చెలకపల్లి శ్రీనివాస్, మిట్ట తిరుపతి, బానకర్, అడప శ్రీనివాస్, మెతుకు దేవరాజ్, గుండు శ్రావణ్, చెలకలపల్లి సతీశ్, వంశీకృష్ణ, భాగ్యలక్ష్మి, శ్రీనివాస్, పుట్ట రమేశ్, స్వామి వివేక్, భూదార్థి శ్రీనివాస్, ఇసంపల్లి తిరుపతి ఉన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరికలు..**

మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనంలో మూర్మూర్ మాజీ సర్పంచ్ గోపు కొంరయ్య యాదవ్, యాదాల రాజు, అంతర్గాంకు చెందిన యువత నందా సంజీవ్, సాగర్, అనిల్, సాయి, వీర్రారాజులు నాయకులు కోల సంతోశ్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చందర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

# ఓర్వలేకే తప్పుడు ప్రచారం

- నా హయాంలోనే మంథని అభివృద్ధి
- మళ్లీ గెలిపిస్తే మరింత ప్రగతి
- కాంగ్రెస్ మోసపు మాటలు నమ్మద్దు
- ఒక్క అవకాశం ఇవ్వండి.. సేవకుడిగా ఉంటా
- మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్



అభివృద్ధి పనుల బుక్‌లెట్‌ను అందజేస్తున్న పుట్ట మధూకర్, శైలజ

మంథని, నవంబర్ 2: ఒక బీసీ బిడ్డ రాజకీయంగా ఎదగడాన్ని చూసి ఓర్వలేకే తనపై ప్రతిపక్షాల నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టమధూకర్ మండిపడ్డారు. సోషల్ మీడియాను అడ్డుపెట్టుకొని తనను రాజకీయంగా సమాధిచేసేందుకు యత్నిస్తున్నారని విమర్శించారు. నేను ఎవరికైనా అన్యాయం చేస్తే శిక్షించాలి కాని, ప్రజలకు మేలు చేస్తే తనను బద్నాం చేయడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. గతంలో దుర్మార్గపు ప్రచారం చేసి ఇక్కడి ప్రజలకు దూరం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతవాసులు ఆలోచించి పనిచేసే వారిని ఆదరించాలని కోరారు. గురువారం మంథనిలోని సీఆర్‌కే అపార్ట్‌మెంట్, హనుమాన్ నగర్ (ఎరుకలగూడెం), చైతన్యపురి కాలనీ, పద్మశాలి వీధి, బస్టాండ్ ఏరియా, కూచీరాజ్‌పల్లి, గంగాపురి, లైన్‌గడ్డ ప్రాంతాల్లో బల్దియా చైర్‌పర్సన్ పుట్ట శైలజతో కలిసి ముమ్మరంగా ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో, ఎమ్మెల్యేగా, జడ్పీ చైర్మన్‌గా చేపట్టిన అభివృద్ధి పనుల బుక్‌లెట్‌ను చూపుతూ ఓట్లు అభ్యర్థించారు. పుట్ట శైలజ మహిళలకు బొట్టుపెడుతూ బీఆర్ఎస్ అభ్యర్థిని ఆశీర్వదించాలని విజ్ఞప్తిచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయిన తాను.. మంథని ప్రజల్లోనే కన్నవారిని చూసుకుంటున్నానని చెప్పారు. తన తల్లి పుట్ట లింగమ్మ పేరిట ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి ప్రజల సేవలో తరిస్తున్నానని పేర్కొన్నారు. తన సతీమణి శైలజతో కలిసి మంథనిని ప్రగతికి కేరాఫ్‌గా మార్చామని చెప్పారు. కానీ ఈ ప్రాంతం నుంచి అనేక సంవత్సరాలు ప్రాతినిధ్యం వహించిన కాంగ్రెస్ నాయకులు ఇక్కడి ప్ర జలకు చేసిందేమీలేదని దుయ్యబట్టారు. మాయ మాటలు చెబుతూ ప్రజల ముందుకు వస్తున్నారన్నారు. వారిని నమ్మితే నిండా మునగడం ఖాయమని హెచ్చరించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా ఆశీర్వదిస్తే నియోజకవర్గ ప్రజలకు ఐదేళ్ల పాటు సేవకుడిగా పని చేస్తానన్నారు. బడుగు, బలహీన వర్గాలకు మేలు జరగాలన్నా.. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలన్నా.. తనకు ఓటు గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో తగరం సుమలత, శంకర్‌లాల్, కొత్త శ్రీనివాస్, ఎగోలపు శంకర్‌గౌడ్, ఆరెపల్లి కుమార్, ఎక్కటి ఆనంతరెడ్డి, యాకుబ్, శ్రీపతి బానయ్య, వీకే.రవి, కొట్టే పద్మ రమేశ్, గద్రెపల్లి సత్యనారాయణ, కుర్ర లింగ య్య, ప్రసాద్‌రావు, సముద్రాల శ్రీనివాస్, బత్తుల సత్యనారాయణ, సెగ్గెం రాజేష్, బత్తుల సత్యనారాయణ ఉన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరికల జోరు

మంథని బీఆర్ఎస్‌లో చేరికల జోరు కొనసాగుతున్నది. తాజాగా సీఆర్‌కే అపార్ట్‌మెంట్, హనుమాన్‌నగర్(ఎరుకలగూడెం), చైతన్యపురి కాలనీ, పద్మశాలి వీధి, బస్టాండ్ ఏరియా, కూచీరాజ్‌పల్లి, గంగాపురి, లైన్‌గడ్డ ప్రాంతాల్లోని కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి పుట్ట మధూకర్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంథనికి చెందిన ప్రముఖ న్యాయవాది పులి అశోక్, ఆయన సతీమణి, కాంగ్రెస్‌కు చెందిన ఆకుల వేణుకు మధూకర్, పుట్ట శైలజ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు.



మల్లారెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్న రవిశంకర్

# బీఆర్ఎస్‌పై రైతు ప్రేమ

- నామినేషన్ ఖర్చుకు ₹5 వేల అందజేత
- రైతుకు కృతజ్ఞతలు తెలిపిన చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్

గంగాధర, నవంబర్ 2: బీఆర్ఎస్‌పై తనకు ఉన్న ప్రేమను చాటుకున్నాడో రైతు. కేసీఆర్ ప్రభుత్వం ఉంటేనే రైతులకు మంచి జరుగుతుందని, వ్యవసాయం బాగుంటుందని, రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వమే మళ్లీ రావాలని కోరుకుంటున్నాడు. ఎమ్మెల్యే నామినేషన్ ఖర్చుల కోసం ₹5 వేలను అందజేసి తన సంతోషాన్ని పంచుకున్నాడు. గంగాధర మండలం రంగరావుపల్లి గ్రామానికి చెందిన నిమ్మ మల్లారెడ్డికి గ్రామ శివారులో మూడు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. కాగా మల్లారెడ్డి గురువారం బూరుగుపల్లిలోని చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్ నివాసానికి వచ్చాడు. కేసీఆర్ ప్రభుత్వం పనితీరును ఎమ్మెల్యేతో పంచుకున్నాడు. రైతుబంధు కింద యేడాదికి ₹15 వేలు పెట్టుబడి అందజేస్తున్నట్లు, తనకు ₹లక్ష రుణమాఫీ అయినట్లు రైతు మల్లారెడ్డి తెలిపాడు. కేసీఆర్ సర్కారు వచ్చినంకనే వ్యవసాయం బాగుపడ్డదని రైతులు సంతోషంగా ఉన్నారని హర్షం వ్యక్తం చేశారు.

### సీఎం సభను జయప్రదం చేయండి

మంథని, నవంబర్ 2: ఈ నెల 7న జరగనున్న సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని మంథని నియోజకర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ కోరారు. మంథని–గోదావరిఖని ప్రధాన రహదారి వెంట పట్టణ శివారులోని భారత్ పెట్రోల్ పంపు సమీపంలోసభా స్థలంలో ఏర్పాట్లను గురువారం పరిశీలించారు. ప్రజా ప్రతినిధులు, నాయకులకు సూచనలు చేశారు.

# గీతన్నకు అండగా నిలిచింది బీఆర్ఎస్సే

- రాష్ట్ర కల్లు గీత కార్మిక సంక్షేమ సంఘం చైర్మన్ పల్లె రవీందర్ గౌడ్
- పెద్దపల్లిలో గౌడ ఆత్మీయ సమ్మేళనం

పెద్దపల్లి, నవంబర్2: ఉమ్మడి పాలనలో ఆగమైన గీత కార్మికులకు అండగా నిలిచింది బీఆర్ఎస్ సర్కారేనని రాష్ట్ర కల్లు గీత కార్మిక సంక్షేమ సంఘం చైర్మన్ పల్లె రవీందర్ గౌడ్ పేర్కొన్నారు. వారి అభ్యున్నతికి అనేక పథకాలు అమలు చేసిందని చెప్పారు. చెట్టుపై నుంచి పడి గాయపడ్డ, మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ. 5లక్షల బీమా సౌకర్యం కల్పించిందన్నారు. చెట్లపై పన్నును రద్దుచేసి ఆర్థిక భరోసానిచ్చిందన్నారు. గురువారం పెద్దపల్లిలోని ఓ గార్డెన్స్‌లో గౌడ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. మండలి మాజీ చైర్మన్ కే స్వామిగౌడ్, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్, పెద్దపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి రవీందర్‌సింగ్‌తో కలిసి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సర్దార్ పాపన్న జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తూ సముచిత గౌరవమిచ్చారని కొనియాడారు. అండగా నిలుస్తున్న బీఆర్ఎస్‌ను మళ్లీ గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ఉత్త హామీలను నమ్మవద్దని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బుర్ర మౌనిక – శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ వడ్లకొండ ఎల్లస్వామి, తాళ్లపెల్లి మనోజ్ గౌడ్, సురువు రాజేశం, పీఏసీఎస్ డైరెక్టర్ మాచర్ల అశోక్ పాల్గొన్నారు.

### కులవృత్తులకు ప్రోత్సాహం



గ్రామీణ ఆర్థిక వ్యవస్థ గాడిలో పడాలంటే కులవృత్తులను ప్రోత్సహించాలని భావించి సీఎం కేసీఆర్ ఈ దిశగా అనేక చర్యలు చేపట్టారు. చెట్లపై పన్నును రద్దు చేశారు. చెట్టు మీద నుంచి పడి మరణించిన కుటుంబాలకు ఇన్సూరెన్స్ ఇస్తున్నది. మనల్ని ఆదుకంటున్న బీఆర్ఎస్ సర్కారుకు అండగా నిలువాలి.

**- కే స్వామి గౌ, రాష్ట్ర శాసన మండలి మాజీ చైర్మన్**

### గౌడన్నలకు అండగా ఉంటా..



మీరు ఆదరిస్తే రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన. మీరు ఆశించిన మేరకు అభివృద్ధి చేసిన. మరోసారి నాకూ సీఎం కేసీఆర్ ఆవకాశం ఇచ్చారు. గౌడ కులస్తుల ఆశీర్వాదం అవసరం. మళ్లీ గెలిపిస్తే పెద్దపల్లి నియోజక వర్గాన్ని రోల్ మాడల్‌గా తీర్చిదిద్దుతా. గౌడ కులస్తులకు ఎల్లప్పుడు అండగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మీరందరు కారు గుర్తు ఓటు వేయాలి.

**- దాసరి మనోహర్‌రెడ్డి, పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి**